# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
12-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:25

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## తృటిలో తప్పిన రాజ్యసభ చాన్స్!

**జీవన్ రెడ్డి విషయంలో జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత.!**

**వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి చూపు జీవన్ రెడ్డి వైపే ఉంది. దాదాపు నాలుగు దశాబ్దాల అనుబంధానికి గుడ్ బై చెబుతూ ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కెసిఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితిలో చేరేందుకు సిద్ధపడ్డారు. ఇప్పటికే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అధినేత కెసిఆర్ లతో భేటీ అయ్యారు జీవన్ రెడ్డి. త్వరలోనే

మిగతా 2లో

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా

- మిగతా 2వ పేజీలో

## తమిళ పాలిటిక్స్‌లోకి రోజా?!



**డీఎంకేకు మద్దతుగా ప్రచారం**

**వైసీపీలో తగ్గిన ప్రాధాన్యం**

**అందుకే పక్క రాష్ట్రం వైపు చూపు**

మాజీ మంత్రి రోజా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారా? తమిళ రాజకీయాల్లోకి వెళ్తారా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. గత కొంతకాలంగా రాజకీయాల్లో యాక్టివ్ తగ్గించారు. పైగా రాజకీయాల్లోకి వచ్చాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**
ఈ తరుణంలో ఆమె తెలుగు పాలిటిక్స్ నుంచి.. తమిళ్ పాలిటిక్స్ లోకి వెళ్తారన్న ప్రచారం జోరందుకుంటుంది.

ఆది నుంచి సానుకూలత..

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్నాయి. అయితే తమిళనాడులో అధికార డిఎంకెకు మద్దతుగా రోజా ప్రచారం చేస్తున్నారు. ఆది నుంచి డీఎంకే విషయంలో రోజా సానుకూలంగా ఉన్నారు. అందుకే ఆమె ఆ పార్టీలో చేరుతారన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోసారి డీఎంకే అధికారంలోకి

- మిగతా 2వ పేజీలో

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

**తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం**

**ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు**



**కోల్‌కతా, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్

మిగతా 3లో




## ఈ సారి వర్షాలు తక్కువే

జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం




## మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి



**డిజిటల్ మీడియా ప్రారంభించనున్నట్లు వెల్లడి**

**వైసిపి హయాం నుంచి ఇటువంటి ప్రకటనలు**

**ఎట్టకేలకు కార్యాచరణ మొదలు**

వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మీడియా వ్యాపారంలో అడుగుపెడుతున్నారు. ఏడాది కిందట ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇకనుంచి రాజకీయాలు చేయనని.. రాజకీయాలు మాట్లాడనని.. వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు. కానీ ఆ మాట మీద నిలబడలేకపోయారు.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏడాది తిరగకముందే తాను రాజకీయాల్లోకి రావాలని అనిపిస్తోందని.. త్వరలో ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరుతానని కూడా ప్రకటించారు విజయసాయిరెడ్డి. అయితే ఇప్పుడు మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్లు సోషల్ మీడియా వేదిక ద్వారా తెలిపారు. అయితే అది డిజిటల్ మీడియా అని తేల్చి చెప్పారు.



## బొత్స ఎందుకు ఏడ్చారు?

**జగన్ పక్కన పెడతారు అన్న విశ్లేషణ**

**కాంగ్రెస్ లో ఉన్నప్పుడు వైయస్ ఫ్యామిలీ పై విరుచుకు పడిన వైనం**

**దానిని గుర్తు చేసిన మంత్రి అచ్చెన్న**

**ఆ భయంతోనే ఏడ్చారు అంటూ విశ్లేషణలు**

## గుడివాడ అమర్నాథ్‌కు షాక్

**ఆరు నెలల జైలు శిక్ష విధించిన కోర్టు**

**రూ. 5 వేల జరిమానా సైతం**



**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** వైసీపీ మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ కు షాక్ తగిలింది. ఆయనకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఆరేళ్ల కిందట జరిగిన ఓ ఘటనకు సంబంధించి న్యాయస్థానం తీర్పు చెప్పింది.

## దువ్వాడ 'ఉత్తరాంధ్ర' ఉద్యమం

**ప్రత్యేక రాష్ట్రం దిశగా వైసీపీ బహిష్కృత నేత**

**మీడియా ముందుకు వచ్చి రాష్ట్రం ప్రకటించాలని డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** పొలిటికల్ జంక్షన్ లో ఉన్నారు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. కుటుంబ వ్యక్తిగత వ్యవహారాలతో పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారన్నది ఆయనపై ఉన్న ఫిర్యాదు. అందుకే ఆయనపై వేటు వేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ ఆయన మాత్రం ఎప్పటికైనా వైసీపీలో చేరుతానని..

మిగతా 3లో

## ఎప్పుడు ఎన్నికలొచ్చనా..అవి కెసిఆర్ ఎన్నికలే

**కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు**

**అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్**

**నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం**

**ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్**



హైదరాబాద్,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ): ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

మిగతా 2లో

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

**మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం**

**బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**






## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

## మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటినుంచో సన్నాహాలు.. విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడే సొంతంగా మీడియా పెడతానని ప్రకటించారు. అప్పట్లో దీనిని ఆశ్చర్యంగా చూశారు. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సాక్షి మీడియా అండగా ఉంది. మళ్లీ విజయసాయిరెడ్డి ఎందుకు పెడతారు అని ప్రశ్న ఉత్పన్నమైంది. మరోవైపు ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, ఈనాడు రామోజీరావులు మీడియా ఉందని చెప్పి ఇబ్బంది పెడుతున్నారని.. అందుకే తాను ఒక మీడియాను ప్రారంభిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. విజయసాయి రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు వచ్చిన క్రమంలో.. అప్పట్లో కూడా ఆయన మీడియాను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఇప్పుడు మాత్రం మీడియాను ప్రారంభిస్తున్నట్లు ఆయన సోషల్ మీడియా వేదికగా తెలపడం విశేషం.

**సాక్షి ఏర్పాటులో కీలక పాత్ర**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటులో విజయసాయిరెడ్డి పాత్ర ఉంది. అయితే జగన్మోహన్ రెడ్డితో ఆయన జర్నీ ప్రారంభం అయింది. రాజశేఖర్ రెడ్డి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సొంతంగా ఒక పత్రిక ఉండాలని భావించి సాక్షిని ప్రారంభించారు. తర్వాత టీవీ ఛానల్ ను సైతం మొదలుపెట్టారు. అప్పట్లో వీటీ ఏర్పాటు వెనుక విజయసాయిరెడ్డి పాత్ర ఉంది. అందుకే జగన్మోహన్ రెడ్డి అక్రమస్తుల కేసుల్లో జగతి మీడియా పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన తర్వాత ఏ పార్టీలో చేరలేదు విజయసాయిరెడ్డి. కూటమి పార్టీల నుంచి సానుకూలత రాలేదు. అలాగని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వెళ్లలేరు విజయసాయిరెడ్డి. అందుకే తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు డిజిటల్ మీడియాను ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి బలంగా నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా మొదలుపెట్టారు. త్వరలో డిజిటల్ మీడియాకు సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. క్రమేపీ మెయిన్ మీడియా గా దీనిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు వేసినట్లు తెలుస్తోంది.

## గుడివాడ అమర్నాథ్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్యాయత్నం కేసుగా పరిగణలోకి తీసుకొని కోర్టు ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. దీనిపై స్పందించారు గుడివాడ అమర్నాథ్. న్యాయ సహాయం కోసం హైకోర్టును ఆశ్రయిస్తానని కూడా చెప్పారు.. అయితే సాధారణంగా గుడివాడ అమర్నాథ్ విషయంలో ఏ వార్త అయినా సోషల్ మీడియాలో ట్రెండిగా నిలుస్తుంది. అది సర్వసాధారణం కూడా. ఇప్పుడు కూడా ఆయన జైలు శిక్ష అనేసరికి అందరూ ఆశ్చర్యపోయారు. కానీ గతంలో ఆయన ఓ నిరసనకు హాజరైన క్రమంలో నమోదైన కేసులో భాగంగానే అని తెలియడం.. అంతా తేలిగ్గా తీసుకుంటున్నారు.

**రైల్వే జోన్ కోసం..**

2016లో ప్రత్యేక రైల్వే జోన్ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట పట్టింది. ఆ సమయంలో గుడివాడ అమర్నాథ్ ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు ప్రయత్నించారన్న కేసు నమోదు అయింది. అప్పటినుంచి కోర్టులో విచారణ కొనసాగుతోంది. నిన్ననే కోర్టులో తుది విచారణ జరిగింది. న్యాయమూర్తి గుడివాడ అమర్నాథ్ కు ఆరు నెలలపాటు జైలు శిక్ష విధిస్తూ.. 5000 రూపాయల జరిమానా విధించారు. అయితే గుడివాడ అమర్నాథ్ ఈ ఘటనపై స్పందించారు. హైకోర్టులో ఆపిల్ చేస్తానని చెప్పారు. అంతటితో ఆగకుండా తన వల్లే విశాఖ రైల్వే జోన్ వచ్చిందని ప్రకటించుకున్నారు.

**వైసిపి హయాంలో జాప్యం..**

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఇస్తామని విభజన హామీల్లోనే అప్పట్లో పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగానే విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను ప్రకటించారు. కానీ వైసీపీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎటువంటి భూములు కేటాయించలేదు. కనీసం దాని గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. విశాఖకు చెందిన మంత్రిగా. కీలక నేతగా ఉన్న గుడివాడ అమర్నాథ్ సైతం దీనిపై దృష్టి పెట్టలేదు. కానీ ఇప్పుడు పాత కేసులో తీర్పు పుణ్యమా అని.. గుడివాడ అమర్నాథ్ ప్రత్యేక రైల్వే జోన్ తన వల్లే వచ్చింది అని ప్రకటించుకోవడం గమనార్హం.

# బొత్స ఎందుకు ఏడ్చారు?

ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో బొత్స సత్యనారాయణ హాట్ టాపిక్. రెండు రోజుల కిందట ఆయన ప్రెస్మీట్లో వైయస్ రాజశేఖర్ రెడ్డిని తలుచుకొని బోరున విలపించారు. కేవలం ఏడ్చేందుకే ఆయన ప్రెస్ మీట్ పెట్టినట్టు కనిపించారు. అయితే ఇప్పుడు బొత్స తీరుపై రకరకాల చర్చ నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి పై కూటమి మంత్రి కింజరాపు అచ్చెనాయుడు విమర్శలు చేసే క్రమంలో బొత్స పేరు తీసుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డి అధికారం కోసం ఎంతవరకైనా తెగిస్తారని ఆరోపించారు. తండ్రి చావు సమయంలో కూడా ఆయన ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు చేశారని చెప్పుకొచ్చారు. అప్పట్లో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న బొత్స సత్యనారాయణ దీనిపై విమర్శలు చేశారని కూడా చెప్పడం దుమారం రేగింది. దానిని పట్టుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు బొత్స. బోరున విలపిస్తూ తనకు ఏ పాపం తెలీదని చెప్పుకొచ్చారు. అయితే ఎంతటి పరిస్థితినైనా ఎదుర్కొనే బొత్స అలా ఏడ్చేసరికి అందరూ ఆశ్చర్యపోయారు. కానీ బొత్స అలా రోదించడం వెనుక అనేక రకాల కారణాలు ఉన్నాయని ఇప్పుడు విశ్లేషణలు మొదలయ్యాయి. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి తనను పక్కన పెడతారన్న ఆందోళనతోనే ఆయన ఈ ఏడుపు డ్రామాలకు తెరతీసారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు..**

ఉమ్మడి ఏపీలో పిసిసి అధ్యక్షుడిగా వ్యవహరించారు బొత్స సత్యనారాయణ. అప్పట్లో ఒక్క జగన్మోహన్ రెడ్డి పై మాత్రమే కాదు వైయస్ కుటుంబ సభ్యులపై కూడా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. 2009లో రెండోసారి అధికారంలోకి వచ్చారు రాజశేఖర్ రెడ్డి. కానీ అక్కడకు కొద్ది రోజులకే హెలికాప్టర్



ప్రమాదంలో చనిపోయారు. అప్పట్లో క్యాబినెట్ సహచరులు అంతా సీనియర్లు. అందులో బొత్స సత్యనారాయణ కూడా ఒకరు. అలా ముఖ్యమంత్రి రేసులో కూడా ఉండేవారు. కానీ హై కమాండ్ ముఖ్యమంత్రి పదవిని కిరణ్ కుమార్ రెడ్డికి ఇచ్చి పిసిసి అధ్యక్ష పదవి బొత్స సత్యనారాయణ కు కట్టబెట్టింది. జాతీయస్థాయిలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండే సమయం అది. ఆపై బలంగా కనిపించిన సమయంలోనే పిసిసి అధ్యక్షుడిగా ఉన్నారు బొత్స. ఈ క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వెళ్లిపోయారు. ఆయనకు అండదండగా నిలిచేవారు వైయస్ విజయమ్మ,షర్మిల. అప్పట్లో వారు కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడంతో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న బొత్స అంతే దూకుడుగా స్పందించేవారు. వారి కుటుంబ సభ్యులపై కూడా అనుచిత వ్యాఖ్యలు ఉన్నాయి. ఒకానొక దశలో రాజశేఖర్ రెడ్డికి తాగుడు అలవాటు ఉందని కూడా బయటపెట్టారు ఆయనే. అప్పట్లో బొత్స వ్యాఖ్యలతో విజయమ్మ మనస్థాపానికి కూడా గురయ్యారట.

**చాలా ఆలస్యంగా వైసీపీలోకి..**

అయితే రాజకీయంగా ఎవరి అవసరం ఎవరికీ వస్తుందో చెప్పలేం. కానీ తన విషయంలో బొత్స సత్యనారాయణ వ్యవహరించిన తీరు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్లంతా వైసిపి బాట పట్టారు. ఒక్క బొత్స సత్యనారాయణ మాత్రం రాలేకపోయారు. అందుకు కారణం జగన్ తో పాటు వైయస్ ఫ్యామిలీపై బొత్స చేసిన వ్యాఖ్యలే అని తెలుస్తోంది. కానీ 2014లో ఓడిపోయిన తర్వాత విజయనగరం తో పాటు ఉత్తరాంధ్రలో బొత్స అవసరం జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. బొత్సకు సైతం వేరే ఆప్షన్ లేదు. కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బ తినడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయింది బొత్స ఫ్యామిలీ. జగన్మోహన్ రెడ్డి సైతం పాత పగలు మరిచిపోయి బొత్స ఫ్యామిలీకి ఎనలేని ప్రాధాన్యమిస్తూ వచ్చారు.

**ప్రస్తుతం ఎనలేని ప్రాధాన్యం..**

అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్ తర్వాతే ఎవరూ అంటే బొత్స అనే సమాధానం వస్తుంది. ఎందుకంటే బొత్సను తీసుకొచ్చి విశాఖ ఎమ్మెల్సీ ని చేశారు. ఏకంగా శాసనమండలిలో విపక్ష నాయకుడిగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఇటువంటి సమయంలో బొత్స పాత వ్యవహార శైలి గుర్తుకు తెస్తే జగన్మోహన్ రెడ్డి ఎక్కడ తనను పక్కన పెడతారు అన్న ఆందోళన ఆయనది. అందుకే మీడియా ముందుకు వచ్చి ఏడ్చారని విశ్లేషణలు మొదలయ్యాయి. చివరకు షర్మిల సైతం అప్పటి సంగతులను గుర్తుచేస్తూ బొత్స తీరును తప్పు పట్టారు. ప్రస్తుతం ఇది ఏపీ రాజకీయాల్లో వైరల్ అంశంగా మారిపోయింది.

## తృటిలో తప్పిన రాజ్యసభ చాన్స్!

ఆ పార్టీలో అధికారికంగా చేరబోతున్నారు. అయితే ఇప్పుడు జీవన్ రెడ్డి చేరికతో భారత రాష్ట్ర సమితికి వచ్చే ప్రయోజనం. కలిసివచ్చే నాయకులు? భవిష్యత్తులో జీవన్ రెడ్డి ఎలాంటి ప్రభావం చూపుతారో అనే చర్చ తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో నడుస్తోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన జీవన్ రెడ్డి నందమూరి తారక రామారావు తో విభేదించి కాంగ్రెస్ లో చేరారు. ప్రారంభం నుంచి కెసిఆర్ తో రాజకీయ వైరం ఉంది. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన కెసిఆర్ వద్దకు చేరారు. కాంగ్రెస్ పార్టీలో జరిగిన దారుణ అవమానంతోనే ఆయన గులాబీ బాట పట్టారు. తన రాజకీయ ప్రయోజనం కంటే కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి పతనం గురించి ఆయన ఎక్కువగా ఆలోచిస్తున్నట్లు అర్థం అవుతోంది. అయితే ఇందులో ఆయన ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

**కొత్తగా ప్రచారం**

కానీ జీవన్ రెడ్డిని వదులుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధపడిందన్న ప్రచారం నడిచింది. జీవన్ రెడ్డి ఎపిసోడ్ ను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పార్టీ హై కమాండ్ తేలికగా తీసుకుందన్న ప్రచారం నడిచింది. అయితే జీవన్ రెడ్డి కోసం రేవంత్ రెడ్డి చివరి వరకు ప్రయత్నాలు చేసినట్లు ఇప్పుడు కొత్త ప్రచారం ప్రారంభమైంది. జీవన్ రెడ్డి కాంగ్రెస్ లోనే కొనసాగేలా సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు ఏకంగా రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అయితే జీవన్ రెడ్డికి ఆ విషయం చెప్పారో లేదో కానీ ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీలో కొనసాగనని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత దానం నాగేందర్ ఇదే విషయాన్ని తాజాగా ప్రకటించారు. జీవన్ రెడ్డి మంచి అవకాశాన్ని వదులుకున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు దానం వ్యాఖ్యలు పొలిటికల్ గా హాట్ రేపుతున్నాయి. అయితే వ్యూహంలో భాగంగానే దానం నాగేందర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

**డామేజ్ కంట్రోల్ కోసమే..**

జీవన్ రెడ్డి దాదాపు టిఆర్ఎస్ లో చేరేందుకు ఒక నిర్ణయం తీసుకున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం మొదలు పెట్టింది. కానీ ఇప్పటికే గులాబీ పార్టీలో జీవన్ రెడ్డికి ఒక్క పెద్ద పదవి ఆఫర్ చేసినట్లు సమాచారం. కానీ గందరగోళం సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి వరకు ప్రయత్నించినట్లు.. అయినా సరే జీవన్ రెడ్డి ఆ అవకాశాన్ని జారవిడుచుకున్నట్లు ప్రచారం చేస్తోంది. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడంతో ఎదురయ్యే పొలిటికల్ డ్యామేజ్ ను కంట్రోల్ చేసేందుకే దానం నాగేందర్ తో ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారన్న అనుమానాలు పొలిటికల్ పండిట్స్ వ్యక్తం చేస్తున్నారు.

## తమిళ పాలిటిక్స్‌లోకి రోజా?!

(మొదటి పేజీ తరువాయి)

వస్తే ఆ రాష్ట్రం తరఫున నామినేటెడ్ పదవి రోజా దక్కించుకుంటారన్న టాక్ నడుస్తోంది. ఆ ఒప్పందంతోనే ఆమె డీఎంకేకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.

**తమిళ చిత్ర పరిశ్రమ వైపు..**

రోజా భర్త సెల్వమణి తమిళనాడు చిత్ర పరిశ్రమలో మంచి దర్శకుడుగా పేరు తెచ్చుకున్నారు. రోజా సైతం తమిళ చిత్ర పరిశ్రమలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించారు. చిత్తూరు జిల్లా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రోజా.. సెల్వమణిని వివాహం ఆడిన తర్వాత పొలిటికల్ గా ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పని చేశారు. రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలిగా కూడా వ్యవహరించారు. టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరారు. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున నగిరి నుంచి గెలిచారు. 2024 ఎన్నికల్లో మాత్రం దారుణంగా ఓడిపోయారు. అయితే మరోసారి నగిరి టిక్కెట్ ఆమెకు ఇచ్చే ఛాన్స్ లేదని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అందుకే క్రమేపి ఆమె తెలుగు రాజకీయాలకు గుడ్ బై చెప్పి తమిళనాడు పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు డీఎంకే తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

హైదరాబాద్: పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మిా ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగోట్టుకున్నం.

# ఈ సారి వర్షాలు తక్కువే

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు.

# దువ్వాడ 'ఉత్తరాంధ్ర' ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

అధినేత చేరదీస్తారని నమ్మకం గా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి పై అభిమానం చాటుతూనే శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ప్రధానంగా ధర్మాన సోదరులపై నిత్యం కామెంట్స్ చేస్తున్నారు. వారి తీరుతోనే శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం అంచుకు వెళ్లిపోయింది అంటూ సంచలన ఆరోపణలు చేశారు. అయితే జగన్మోహన్ రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో సానుకూలత రావడం లేదు దువ్వాడ శ్రీనివాస్ కు. అందుకే ఇప్పుడు ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

**వైసిపి ఆశ అదే**

జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదన పై రకరకాల ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలమైన చర్చ నడుస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ అంత సీన్ లేదని కూటమి భావిస్తోంది. ఇంతలో ధర్మాన ప్రసాదరావు లాంటివారు అమరావతి లోనే చంద్రబాబు పెట్టుబడి పెడుతున్నారని.. దానికి తాము వ్యతిరేకమని చెబుతున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే తమ ఉద్దేశంగా చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్ర అత్యంత వెనుకబడిన ప్రాంతం అని చెబుతున్నారు. అయితే ఇదే ధర్మాన జగన్మోహన్ రెడ్డి విశాఖను పాలన రాజధానిగా చేసినప్పుడు ఊరు వాడ ప్రచారం చేశారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు మావిగన్ అంటుంటే ధర్మాన నేరుగా దానిపై వ్యాఖ్యలు చేయడం లేదు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం పైనే మాట్లాడుతున్నారు. అయితే ఇప్పటికే రాజకీయంగా ధర్మాన ప్రసాదరావును విభేదిస్తున్న దువ్వాడ శ్రీనివాస్ తెరపైకి వచ్చారు. దువ్వాడ ఏకంగా ఉత్తరాంధ్రను ప్రత్యేక రాష్ట్రంగా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

**వైసీపీలో నో ఆప్షన్..**

ప్రస్తుతం ఇప్పుడు ఉన్న పరిస్థితులు చూస్తుంటే దువ్వాడ శ్రీనివాస్కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో డోర్స్ క్లోజ్ అయినట్టే. మొన్నటికి మొన్న టెక్కలి నియోజకవర్గ పరిధిలోని మూలపేట పోర్టును సందర్శించారు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు. అయితే శాసనమండలిలో వైసీపీకి మద్దతుగా నిలుస్తున్నారు దువ్వాడ. మొన్న ఆ మధ్యన జగన్మోహన్ రెడ్డికి ఎదురయ్యేసరికి దువ్వాడను దగ్గరకు పిలిచి మాట్లాడారు జగన్. కానీ అటు తరువాత దువ్వాడ శ్రీనివాస్ కు జగన్మోహన్ రెడ్డి నుంచి పిలుపు లేదట. పోర్టు సందర్శన విషయంలో కూడా కనీస సమాచారం ఇవ్వలేదట. దీంతో దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు డోర్స్ క్లోజ్ అయ్యాయని దువ్వాడ శ్రీనివాస్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందుకే తాజాగా మీడియా ముందుకు వచ్చి అవసరం అనుకుంటే ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కళింగాంధ్రప్రదేశ్ చరిత్రను వివరించారు.

**ప్రత్యక్ష ఎన్నికల్లో తిరస్కారం..**

కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలం పనిచేశారు దువ్వాడ శ్రీనివాస్. ఆ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం ఓడిపోవడం పరిపాటిగా మారింది. మధ్యలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి వెళ్లినా ఆయనకు వర్కౌట్ కాలేదు. తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశాలు కల్పించారు. కానీ ఆయనకు మాత్రం అదృష్టం లేకుండా పోయింది. అందుకే జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. అయితే కుటుంబ వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీకి దూరమయ్యారు దువ్వాడ. అయితే ఇప్పుడు వైసీపీలో తిరిగి చేరే ఛాన్స్ లేకపోవడంతో ప్రత్యేక ఉత్తరాంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని అందుకునేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి దువ్వాడ శ్రీనివాస్ నిర్ణయం ఎలా ఉంటుందో.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

## అధికారికంగా ప్రకటించిన బోర్డు

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. అతివేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో, ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతబస్తీకి చెందిన అబ్దుల్ సోహెద్ (20) షేక్ సాహిల్ (17)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నట్లు సమాచారం. పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ÷ుయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు.

# గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి

## పెండింగ్ పనులు పరిశీలించిన ఎంపి రఘునందన్



సిద్దిపేట,ఏప్రిల్11: గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీలకమైనదని..నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు. రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డు వ్యవహారంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి తానే స్వయంగా వచ్చి పరిశీలించానని తెలిపారు. జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి ఈ పనులపై చొరవ తీసుకుంటానని అన్నారు. ఒక వేళ రైతు భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# హైవేపై నిలిపిన వాహనాలే టార్గెట్

## డీజిల్ దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

## వేయి లీటర్ల డీజిల్ సహా వాహనాలు స్వాధీనం

నల్గొండ,ఏప్రిల్11: రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు. హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

## నార్సింగ్ పోలీస్ స్టేసన్‌లో లాయర్‌పై ఫిర్యాదు

హైదరాబాద్:ప్రముఖ సింగర్ మంగ్లీ తనను సుభా సియపోగు అనే న్యాయవాది వేధిస్తున్నానంటూ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాను రూ.150 కోట్ల మోసానికి పాల్పడ్డానంటూ సుభా సింగబోష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో ఒక వ్యక్తి తనను పరిచయం చేసుకున్నాడని, అప్పటి నుంచి అమర్యాదగా, బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు.




# ఒక్క వ్యక్తి పగ.. లక్షలాది మంది చావు: శకుని ప్రతీకార యాత్ర

చరిత్ర పుటలను ఒకసారి వెనక్కి తిరగేస్తే మనకు కనిపించేవి కేవలం రాజ్యాల గెలుపోటములు మాత్రమే కాదు. ఆ గెలుపుల వెనుక ఉన్న కుతంత్రాలు, ఆ ఓటముల వెనుక ఉన్న రక్తాశ్రువులు. ప్రపంచ చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు కుప్పకూలాయి, ఎన్నో వంశాలు నామరూపాల్లేకుండా పోయాయి. ఇవన్నీ కేవలం భౌగోళిక కారణాల వల్లనో, రాజకీయ అవసరాల వల్లనో జరిగాయని అనుకుంటే అది మన పొరపాటే అవుతుంది. చరిత్రను నిశితంగా గమనిస్తే, చాలాసార్లు ఒక వ్యక్తి మనసులో పేరుకుపోయిన తీవ్రమైన ప్రతీకారేచ్ఛ యావత్తు సమాజాన్ని సర్వనాశనం చేసిన సందర్భాలు కోకొల్లలు. భారతీయేతిహాసమైన మహాభారతంలో శకుని అనే పాత్ర ఇందుకు ఒక సజీవమైన, భయంకరమైన నిదర్శనం.గాంధార రాజపుత్రుడిగా, ద్యూత క్రీడలో ఆరితేరిన నిపుణుడిగా, వ్యూహరచనలో సాటిలేని మేధావిగా శకుని గుర్తింపు పొందాడు. కానీ, అతడు తన జీవితంలోని ప్రతి శ్వాసను, ప్రతి ఆలోచనను కేవలం ఒక్క లక్ష్యానికే అంకితం చేశాడు. అది కురు వంశాన్ని మూలమట్టంతో సహా పెకిలించి వేయడం. ఒక మేధస్సు వినాశనానికి అంకితమైతే అది ఎంతటి ప్రళయాన్ని సృష్టిస్తుందో శకుని జీవితం మనకు కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది. శకుని ప్రతీకారానికి పునాది ఎక్కడో లేదు, అది అతని సొంత కుటుంబ విషాదంలోనే నిహితమై ఉంది. తన సోదరి గాంధారికి అంధుడైన ధృతరాష్ట్రుడితో వివాహం నిశ్చయమైనప్పుడు, శకుని మనసు విలవిల్లాడి పోయింది. అది కేవలం ఒక సంబంధం కాదు, తన సోదరి జీవితాన్ని చీకట్లోకి నెట్టేయడమేనని అతడు బలంగా నమ్మాడు. భీష్మ పితామహుడు ఆనాడు బలవంతంగా చేసిన ఆ నిర్ణయం, శకుని గుండెల్లో ఒక నివురు గప్పిన నిప్పురవ్వను రాజేసింది. ఆ ఒక్క అపరాధ భావన, ఆ ఒక్క అన్యాయం అతన్ని ఒక మనిషిగా కాకుండా, ఒక ప్రతీకార యంత్రం గా మార్చివేసింది.మనం గమనించాల్సింది ఏమిటంటే, శకుని తన శత్రువులపై నేరుగా దాడి చేయలేదు. అతడు మానసిక యుద్ధ తంత్రాన్ని (Psychological ఝుీతీట్ఘుతీవ) ఎంచుకున్నాడు. తన మేనల్లుడైన దుర్యోధనుడి మనసులో చిన్నతనం నుండే పాండవుల పట్ల విషబీజాలు నాటాడు. ద్వేషాన్ని పెంచి పోషించాడు. కురుసభలో ద్రౌపదిని అవమానపరిచేలా వ్యూహం పన్నాడు. ఆ ఒక్క అవమానం పాండవుల మనసులో ఆరని అగ్నిని రగుల్కొల్పింది. ఆ అగ్నే చివరకు కురుక్షేత్ర రణరంగంలో పద్దెనిమిది రోజుల పాటు ప్రళయతాండవం చేసి, కురు వంశాన్ని అక్షరాలా బూడిద కుప్పగా మార్చింది.ఇక్కడ ఒక కీలకమైన ప్రశ్న ఉదయిస్తుంది శకుని తాను అనుకున్న ప్రతీకారం తీర్చుకున్నాడు, కురు వంశాన్ని నాశనం చేశాడు. మరి అతడు విజేతగా నిలిచాడా? చరిత్ర సాక్షిగా దీనికి సమాధానం లేదు అనే చెప్పాలి.

ప్రతీకారం అనేది ఒక ద్విముఖ ఖడ్గం వంటిది. అది శత్రువును నరకడమే కాదు, పట్టుకున్న వాడి చేతిని కూడా రక్తసిక్తం చేస్తుంది. శకుని కురు వంశాన్ని నాశనం చేసే క్రమంలో తన సొంత వంశమైన గాంధారులను కూడా బలిపెట్టాడు. ఆ యుద్ధంలో చివరకు మిగిలింది శవాల దిబ్బలు తప్ప ఏ ఒక్కరూ మనశ్శాంతితో లేరు. ఆధునిక మనస్తత్వ శాస్త్రం (Psychology) ప్రకారం, ఒక వ్యక్తి తీవ్రమైన కోపంతో లేదా ప్రతీకార భావనతో ఉన్నప్పుడు మెదడులోని అమిగ్డాలా (ూఎఎస్త్రఝుశ్రీఝ) అనే భాగం అత్యంత ఉద్రేక్తంగా మారుతుంది. ఈ స్థితిలో మనిషికి హేతుబద్ధమైన ఆలోచనా శక్తి (Rational Thinking) నశిస్తుంది. శకుని విషయంలో ఇదే జరిగింది. తన అసాధారణ మేధస్సును, రాజనీతిజ్ఞతను ఒక సామ్రాజ్య నిర్మాణానికి వాడి ఉంటే అతడు చరిత్రలో ఒక గొప్ప ధీశాలిగా నిలిచేవాడు. కానీ, అతడు వినాశనాన్ని ఎంచుకున్నాడు. తన జీవితంలోని సంతోషాన్ని, శాంతిని, తృప్తిని ఆ ద్వేషానికే బలి ఇచ్చాడు.శకుని కథ కేవలం పురాణాలకో, ద్వాపర యుగానికో పరిమితం కాదు. నేటి ఆధునిక కాలంలోనూ మనకు అడుగడుగునా శకుని ప్రవృత్తి కనిపిస్తూనే ఉంది నేటి రాజకీయాల్లో పార్టీల మధ్య ఉండాల్సిన ఆరోగ్యకరమైన పోటీ, వ్యక్తిగత ప్రతీకారంగా మారుతోంది. అభివృద్ధి మరుగున పడి, ప్రత్యర్థులను అణచివేయడమే పరమావధిగా సాగుతున్న రాజకీయం సమాజానికి చేటు కలిగిస్తోంది. ఆస్తి తగాదాలు, అహాల వల్ల తలెత్తే పంతాలు తరతరాల శత్రుత్వానికి దారితీస్తున్నాయి. రెండు కుటుంబాలూ ఆర్థికంగా, మానసికగా కుంగిపోతున్నా సరే, ప్రతీకారం అనే మత్తులో వాస్తవాలను గ్రహించలేకపోతున్నాయి. దేశాల మధ్య యుద్ధాలు చారిత్రక అన్యాయాలకు ప్రతీకారంగా మొదలై, చివరకు అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి.అన్యాయం జరిగినప్పుడు మనిషి మౌనంగా ఉండాలా? కచ్చితంగా వద్దు. కానీ ప్రతిస్పందన (Response) అనేది ప్రతీకారం (Revenge) కాకూడదు. న్యాయపోరాటం, సామాజిక సంస్కరణ, సంభాషణలు మాత్రమే నాగరిక ప్రపంచంలో అన్యాయానికి అసలైన పరిష్కారాలు.మహాత్మా గాంధీ అన్నట్లు, కంటికి కన్ను అనే సిద్ధాంతం అనుసరిస్తే ఈ ప్రపంచమంతా గుడ్డిది అవుతుంది. చరిత్రలో గొప్ప మార్పులు తెచ్చిన నాయకులెవరూ ప్రతీకార మార్గాన్ని ఎంచుకోలేదు. నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాలో దశాబ్దాల పాటు జైలు శిక్ష అనుభవించినా, బయటకు వచ్చి క్షమాగుణంతో దేశాన్ని ఏకం చేశారు. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అహింసా మార్గంలో అన్యాయాన్ని ఎదిరించారు. వీరంతా శకుని మార్గానికి భిన్నంగా ఉన్నతత్వ మార్గాన్ని ఎంచుకున్నారు.వ్యక్తిగత స్థాయిలో మనం ఎవరికైనా ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నప్పుడు, మనం నిజానికి మన ఆనందాన్ని పణంగా పెడుతున్నాం. అవతలి వ్యక్తి తన జీవితాన్ని తాను గడుపుతుంటే, మనం మాత్రం వారిపై ఉన్న కోపాన్ని గుండెల్లో మోస్తూ మన కాలాన్ని విషతుల్యం చేసుకుంటున్నాం.క్షమించడం అంటే అవతలి వారికి అవకాశం ఇవ్వడం కాదు మనకు మనం ఆ ద్వేషం నుండి స్వేచ్ఛ ఇచ్చుకోవడం.శకుని పాత్ర మనకు ఇచ్చే గొప్ప పాఠం ఇదే మేధస్సు ఎంత ఉన్నా అది విధ్వంసానికి కాకుండా వికాసానికి వాడబడాలి. వ్యక్తిగత కోపాన్ని సామాజిక విపత్తుగా మార్చడం ఎప్పటికీ గొప్పతనం అనిపించుకోదు. ప్రతీకారం అనే పునాదిపై నిర్మించుకున్న సంతోషం ఎప్పటికీ శాశ్వతం కాదు. అది ఇసుక మేడలా ఎప్పుడో ఒకప్పుడు కూలిపోక తప్పదు. కాబట్టి, శకుని మార్గాన్ని విడనాడి, వివేకంతో కూడిన శాంతి మార్గాన్ని అన్వేషించడమే నేటి తరానికి అవసరం. ప్రతీకారం మిమ్మల్ని ఒక్క క్షణం విజేతగా నిలబెట్టవచ్చు, కానీ క్షమ మరియు విజ్ఞత మిమ్మల్ని చరిత్రలో శాశ్వతంగా నిలబెడతాయి.





డా .సూర్యదేవర రామకృష్ణ
9490754169



## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కి అభినందనల వెల్లువ...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్రంకి చెందిన రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన నేపథ్యంలో ఒకటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మనుసింగ్ ని ఎంపిక చేయగా మరో స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అనేక కీలక అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు ప్రజా ప్రభుత్వ సలహాదారుడి గా బాధ్యతలు నిర్వహిస్తున్న వేం నరేందర్ రెడ్డి ని ఎంపిక చేసిన సందర్భంగా ఆయన తనకు పార్టీలో అత్యంత సన్నిహితులైన పార్టీ ముఖ్య నేతలతో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఎం.పి వేం నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి శేరి లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి పాలనను గుర్తు చేసుకున్నారు. నగర ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐఐఐటీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్నా అండర్ గ్రౌండ్ మరియు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ రాజధాని ఢిల్లీ లో మరియు పెద్దల సభలో వేం నరేందర్ రెడ్డి కీలకంగా మారుతారన్న అభిప్రాయం బలంగా వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం

**జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నిర్వహణ**



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొని జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జయంతికి ఒక్కరోజు ముందు మండల లోని అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి 14-4-2026 రోజున మండలంలోని ప్రతి భూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు,కార్యకర్తలు కలిసి అంబేద్కర్ జయంతి నిర్వహించాలని మండల సమావేశంలో పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా,జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ,ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ బిజెపి నాయకులు మజ్జిగ నరేష్, నాయకులు ఎరుకలి వాసుదేవ్, రాఘవేందర్ రెడ్డి,బూడిది నరసింహ,లోడీ వెంకటయ్య, పొడుగు వెంకటేశం,బండి ఉప్పలయ్య,మేడి సాగర్,పైల్ల ప్రశాంత్,ఎలగందుల శ్రీనివాస్, బబ్బూరి శివలింగం,లోడి మణికాంత్,గజ్జెలి మధు,ఆకుల సత్తయ్య,సూర్య,లోడి మహేష్, నరేష్,కందుల సతీష్,కోరే లక్ష్మణ్ ,మద్దెల బాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్ పరిధిలో హఫీజ్ పేట్ హిందూ సమ్మేళనం...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నూతన కమిటీని ఆర్ఎస్ఎస్ ప్రముఖ డాక్టర్ భూషణ్ జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఎం.ఆచార్య గౌరవాధ్యక్షులుగా నరహరి పటేల్ , కార్యదర్శిగా బోయిని మహేశ్ యాదవ్ నియమితులయ్యారు. సలహాదారుడుగా బాలింగ్ యాదగిరి గౌడ్ అలాగే సహాయ కార్యదర్శులుగా మనోజ్ యాదవ్, నవీన్ , ఉపాధ్యక్షులుగా సాయి, కంకమామిడి వెంకటేశ్వర్ గౌడ్, వాసు, నరేందర్ గౌడ్ , కోశాధికారిగా కుమ్మరి శ్రీశైలం , సహ కోశాధికారిగా మన్నె వెంకటేష్ నియమించబడ్డారు. మహిళా సమితి బాధ్యతలను సురేఖ స్వీకరించగా, క్రీడా విభాగానికి వినోద్ , కుమ్మరి జితేందర్ కార్యవర్గ సభ్యులుగా గౌతమ్ గౌడ్, రామకృష్ణ పటేల్, నిమ్మల శేఖర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బోయిని వెంకటేష్ యాదవ్, బోయిని కృష్ణ యాదవ్, కుమ్మరి వెంకటేష్,దేవి, మల్లికార్జున్ గౌడ్, అశోక్ నాయి, రవి ముదిరాజ్, విజయ్, కృష్ణ, ప్రవీణ్ ముదిరాజ్, ఆంజనేయులు చౌదరి, నరేష్, రాజా తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో రాబోయే మే 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించబడనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి హఫీజ్‌పేట్ ప్రాంతంలోని హిందువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగనున్నారు అని తెలియ పరచడం జరిగింది.



## ఘనంగా నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు. మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి, సమాజంలో సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను గుర్తు చేశారు.అనగారిన కులాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి అభ్యున్నతికి పూలే చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు మెంబర్లు బుడిద శేఖర్, రాగటి మత్స్యగిరి, ఎలగందుల సైదులు, పైళ్ల ప్రసన్న, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు రచ్చ పల్లవి, తవిటి స్వప్న,తదితరులు పాల్గొన్నారు.



## నాగవారిగూడెం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడి లో అన్నదానం కార్యక్రమం

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెంలో 50 సంవత్సరాల కింద శ్రీ ప్రసన్నాంజనేయ గుడి నిర్మాణం చేయడం జరిగింది. గ్రామంలో నూతన గుడిని నిర్మాణం చేసి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో, నూతన గుడికి శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కవిత స్వామి యాదవ్ మాట్లాడుతూ, గుడి పూర్తి అయింది, ఊరిలో గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అన్నదాన కార్యక్రమం చేయిస్తానని ముఖ్యర్ల జంగయ్య - జయశ్రీ కుటుంబ సభ్యులు, అన్నదానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు విజయవంతం చేశారు.గ్రామ ప్రజలకు, భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

# ఇలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు.. భారీ బందోబస్తు







**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 11:** సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని ఇలాపూర్ గ్రామంలో హైడ్రా అధికారులు భారీగా కూల్చివేతలు చేపట్టారు. కోర్టు పరిధిలో ఉన్న సుమారు 1264 ఎకరాల భూమిని రక్షించేందుకు పెద్ద ఎత్తున హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగారు. ఈ చర్యల నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సర్వే నంబర్లు 171, 172, 173, 175, 212, 213లకు చెందిన భూముల్లో అక్రమంగా నిర్మించబడిన నిర్మాణాలను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా న్యాయవాది ముఖీం కు చెందిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అదేవిధంగా సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఫాం హౌస్‌పై కూడా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ మరియు ఇనాం భూములు కబ్జాకు గురవుతున్నాయని గుర్తించిన అధికారులు, వాటిని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసే అవకాశముందని సమాచారం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గత వారం ఇదే గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, హైకోర్టు న్యాయవాది ముఖీం మీడియా సమావేశం నిర్వహించి హైడ్రా చర్యలను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఆ సమావేశం తరువాతే హైడ్రా ఈ కూల్చివేతలకు ప్రాధాన్యత ఇచ్చిందని కొన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు,పనికి దూరం చేస్తున్న ఈ - కేవైసీని రద్దు చేయాలని డిమాండ్

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 11:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు ఉపాధి పనికి దూరం చేస్తున్న ఈ – కేవైసీని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ క్యాంపియన్ ఇంటికి నిర్వహించిన అనంతరం యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటల బువ్వ పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి – జి రామ్ జి చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయల దాటడం లేదని దీనితో తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, మెడికల్ కిట్టు లేక, నీడ లేక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, పని పరికరాలు ఇచ్చి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఇవ్వాలని యాదగిరి డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటూ ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా నాయకులు వేముల బిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య , గ్రామ నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్ రావ్, గీత, నర్సింహ, రమేష్ ,బుగ్గయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు

# నో హెల్మెట్- నో పెట్రోల్

పెట్రోల్ బంకుల వద్ద నో హెల్మెట్- నో పెట్రోల్ పద్ధతిని పాటించాలి

పెట్రోల్ బంక్ యజమానులతో డీఎస్పీ సమావేశం...

డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్. ఏప్రిల్ 11. క్రైమ్ మిర్రర్:** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ లేకుంటే ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ అమ్మకూడదని శనివారం అన్ని పెట్రోల్ బంకుల యజమానులను సమావేశపరచి డిఎస్పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యజమానులకు అరైవ్ –అలైవ్ కార్యక్రమం గురించి వివరించారు. హెల్మెట్ పెట్టుకున్న ద్విచక్ర వాహనదారులకు, అలాగే కారులో సీటు బెల్టు పెట్టుకున్నా వాహనదారులకు మాత్రమే పెట్రోల్ పోయాలని తెలిపారు. అంతేకాకుండా ప్రమాదాల నివారణలో భాగంగా బాటిల్స్, క్యాన్ లలో పెట్రోల్ కొట్టరాదని తెలిపారు. ప్రతి పెట్రోల్ బంక్ లో సీసీ కెమెరాలు తప్పక అమర్చాలని , అట్టి కెమెరాలు రోడ్డును, బంకు చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా కవర్ చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కనకటి యాదగిరి, ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మర్రి రామ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం):ఏప్రిల్ 11:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మర్రి రామ్ రెడ్డి శ్రీ సాయి అనిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకులుని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,మన్నె మల్లారెడ్డి,భీముడి తిరుమలరెడ్డి,గుదే మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.



## సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 11:** యదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని భారతదేశంలో సామాజిక సంస్కరణల ఉద్యమానికి మార్గదర్శకుడైన జ్యోతిరావు పూలే,కులవ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తి,శూద్రులు, దళితులు మరియు మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు.ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నూతన దారులు తీశారని అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు సమానత్వం, న్యాయం అనే విలువలను బలంగా ప్రచారం చేసింది. ఆయన రచనలు, ఆలోచనలు ఇప్పటికీ మనకు స్ఫూర్తిదాయకమని చెప్పారు.ఈ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం, మానవత్వం విలువలను పాటిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, సుంకిశాల రాములు మాదిగ, గడ్డం వీర స్వామి గౌడ్, మందుల శ్రీధర్ మాదిగ, వేముల వెంకటేష్ మాదిగ,కానుకుంట్ల పుష్ప ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహానుభావుడు, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతి రావు పూలే ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలక రాజు చందన రాజు, గజం అనిత సత్యనారాయణ, సుర్వి చందన రాజు గౌడ్, కోడూరు బీరయ్య, అన్న మల్లేష్, ఉప సర్పంచులు, వెలిజాల శీను, కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, బిజెపి నాయకులు సూర్య పెల్లి శివాజీ, సిపిఐ నాయకులు దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, బీసీ సంఘం నాయకులు బోల్లేపల్లి లక్ష్మణ్ గౌడ్,2వ వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్, ఉప్పల ఆంజనేయులు, ఉప్పల నాగరాజు, మానుపాటి సతీష్, బద్దుల మురళి, యాదయ్య, చిలువేరు సైదులు, మొహమ్మద్ అర్షద్, రిపోర్టర్ సింగం కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను మేయర్ పూనకోల్లు నీరజ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్ల ను ప్రజలకు అందించడంలో తన వంతు పాత్ర పోషించిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బాణోత్ లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు . గత 14 సంవత్సరాల నుండి తనను ఆదరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాలెపు విజయ , ఉద్యాన శాఖ అధికారి అనిత శ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



## ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవశీ, తల్లిదండ్రుల సమావేశశీ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవం, తల్లిదండ్రుల సమావేశము ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, లీడ్ గ్రూప్ ట్రైనర్ కొండమీది వెంకటరత్నం, అబాకస్ ట్రైనర్ సతీష్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ఏ. ఐ .ట్రైనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నూతన పద్ధతిలో విద్యావిధానాన్ని ఏ విధంగా బోధించాలి. మారుతున్న విద్యావిధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అంతేకాకుండా ఈ పాఠశాల లో చదివిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నారని పాఠశాల యాజమాన్యానికి కరస్పాండెంట్ కు వక్తలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పాఠశాల విద్యపై సంతృప్తిని ప్రదర్శించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వనజ ,సుగుణ, లావణ్య, మౌనిక, మాధవి ,సరిత ,స్వప్న, లక్ష్మి, రమాదేవి ,చంద్రిక, సంగీత ,మమత, మానస ,వాసవి, పాఠశాల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఆదర్శ గ్రామంలోని 'బడి బాట' కార్యక్రమం

### పిల్లలకు ఆటపాటలతో నాన్యమైన విద్య

### ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అంటూ నినాదలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అంటూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతోపాటు ప్రభుత్వం పిల్లలకు పౌష్టికాహారం అందిస్తుందని ఐదు సంవత్సరాలు పిల్లలందరూ ప్రభుత్వ బడిలో పేరు నమోదు చేసుకోవాలని ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సాంకేతికత కూడిన ఏఐ టెక్నాలజీతో డిజిటల్ క్లాసులు ప్రైమరీ నుండి ఇంగ్లీష్ విద్యా బోధన ఆటపాటలతో ఆహ్లాద కరమైన వాతావరణంలో విద్యను అందించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు చల్ల మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా చల్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంబట్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పిల్లలకు సాంస్కృతిక సామాజిక కార్యక్రమముతో పాటు సాంప్రదాయ పండుగలు వాటి యొక్క విశిష్టతను తెలియజేస్తూ వారిచే కార్యక్రమాలు వారిచే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి జ్ఞానం తో పాటు మేదో వికాసాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులతో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూ ఐదు సంవత్సరాలు పిల్లల పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు సాయి కృష్ణ . శృతి .రాజబాబు. పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చిత్రకళలలో సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

- తూప్రాన్ పేట బాలుర ఎంజేపీటీ లో ఆర్ట్ అండ్ బుక్స్ ఎగ్జిబిషన్
- ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...
- చిత్రకళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి...
- విద్యార్థుల సమగ్ర వికాసానికి చిత్రకళలు అవసరం....
- హైదరాబాద్ ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి
- ఏ జీవో పి వెంకట్ రెడ్డి, తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి
- ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి





**చౌటుప్పల్, ఏప్రిల్ 11, క్రైమ్ మిర్రర్ :** చిత్రకళ విద్యార్థులలోని సృజనాత్మకతను, జ్ఞానాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తుందని, ఇది విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమని హైదరాబాద్ ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని నేతాజీ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర చార్మినార్, ముషీరాబాద్ పాఠశాల, కళాశాలలో పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్ అండ్ బుక్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ జీవో పి వెంకట్ రెడ్డి, ఆర్ సి ఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆర్ట్ అండ్ కల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.వి.ఆర్ చారి, పోచంపల్లి ఎస్సై కే లైలా లు పాల్గొని ప్రిన్సిపల్ బి.శిరీష రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు తమ రూపొందించిన పెయింటింగ్స్, క్రాఫ్ట్స్, వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన చిత్రలేఖనాలు, త్రీడీ క్రాఫ్ట్ వస్తువులు, పుస్తకాలు వంటి పలు చిత్రకళ నైపుణ్యాలను అతిథులు తిలకించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఆర్సిఓ ఎం గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి ప్రదర్శనలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పుస్తక ప్రపంచాన్ని వారికి పరిచయం చేస్తాయని,అలాగే కళాత్మక నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని అన్నారు. పుస్తక ప్రదర్శన ద్వారా విద్యార్థులలో చదవాలనే ఆసక్తిని పెంచుతాయన్నారు. మహానీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల ఎదగాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు రామాయణ, మహాభారతాలను చిత్ర రూపంలో ప్రదర్శించడం అద్భుతంగా ఉందని కొనియాడారు. పుస్తక పఠన, చిత్రకళాభిరుచి పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవను విద్యార్థులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా చిత్రకళను సందర్శించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

**విద్యార్థులు నిరంతర సాధన ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి: అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి**

విద్యార్థులు చిత్రకళ, పెయింటింగ్ ద్వారా వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. చిత్రలేఖనం,శిల్పకళా వంటి వివిధ కళారూపాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సృజనాత్మక నైపుణ్యాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, భావోద్వేగ నియంత్రణను, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కొత్త చిత్రాలను గీయటం, నమూనాలను తయారు చేయడం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ చారి విద్యార్థులకు సూచించారు. అనంతరం ఏ జీవో పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పరిసరాలను గమనించి, ప్రకృతి దృశ్యాలను వస్తువులను పరిశీలించి వాటిని చిత్రకళా రూపంలో ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల సృజనాత్మక పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చిత్రకళల్లో తమ సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని వారికి నచ్చిన రంగంలో గొప్పగా రాణించాలని తెలిపారు. అనంతరం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థుల సృజనాత్మకతను,పఠనాసక్తిని పెంపొందించటానికి అద్భుతమైన వేదికని తెలిపారు. చిత్రకళ ద్వారా విద్యార్థులతో తమ ఆలోచనలను, భావాలను రంగులు రూపాల ద్వారా పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## డెత్ సర్టిఫికెట్ ఇవ్వను దిక్కున చోట చెప్పుకోండి

### గుడిమల్లాపురం పంచాయతీ సెక్రెటరీ నిర్వాకం

### ఎంపిడీవోకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

### నా మీదే ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తారా అని తిరిగి బాధితుల మీదే పోలీస్టేషన్లో కేసు పెట్టిన పంచాయతీ సెక్రెటరీ



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** మా అమ్మ చనిపోయి సంవత్సరమవుతుంది డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయమని పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని మా పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు బుక్కమ్మ సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కావాలని పంచాయతీ సెక్రెటరీ బ్రహ్మచారికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఆఫీసు చుట్టూ తిరిగి కాళ్లు అరిగిపోతున్నాయి డెత్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదు పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించారు. నన్నే మీరు ప్రశ్నిస్తారా అని ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శి కుటుంబ సభ్యులను తీవ్ర దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ డెత్ సర్టిఫికెట్ ఇవ్వను మీ దిక్కున చోట చెప్పుకోమని పంపించి వేశాడు. దీంతో కుటుంబ సభ్యులు ఈనెల 7వ తేదీన ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి నా మీదే ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తారా అని ఆగ్రహించి ఈనెల 8వ తేదీన ఫిర్యాదు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. డెత్ సర్టిఫికెట్ ఇవ్వమన్నందుకు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోని మా అమ్మ డెత్ సర్టిఫికెట్ ఇప్పించాలని అదేవిధంగా మా మీద అక్రమంగా నమోదు చేసిన కేసును తీసివేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

## ఆధిపత్య భావజాలంపై తిరగబడిన ఆధునిక

# సమాజపు కాంతిరేఖ జ్యోతిబా పూలే

### అసమానతలపై జీవితాంతం పోరుసల్పిన అయన కృషి చిరస్మరనీయం

### కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: దేశంలో వేలఏండ్లుగా కొన సాగుతున్న అసమానతలను విద్య అనే ఆయుధాన్ని మెజార్టీ ప్రజలకు అందించి మనుషుల మధ్య అసమానతలు లేని సమాజం కోసం కృషిచేసిన పూలే ఆధునిక సమాజపు కాంతిరేఖ అని కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కొనియాడారు. మనుషులందరూ సమానమేనని చాటిచెప్పి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన అయన స్పూర్తితో కులరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనీ వారు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతిని పరిష్కరించుకొని పూలే చిత్ర పటానికి ప్రజా సంఘాల జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర రావు లు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు భారతదేశంలో సామాజిక మార్పుకు కృషి చేసిన మహనీయడని చెప్పారు. ప్రముఖ సంఘసంస్కర్తగా, ఆలోచనాపరుడుగా తన జీవితాన్ని కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు అణగారిన వర్గాల, ముఖ్యంగా



మహిళలు మరియు నిమ్న కులాల వారి హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. భారతదేశంలో మహిళా విద్య మరియు సాధికారత ఉద్యమంలో పూలే ఒక మార్గదర్శక వ్యక్తి అన్నారు. సాంప్రదాయ కట్టుబాట్లను బద్దలు కొట్టి, అప్పటి సామాజిక వ్యవస్థను సవాలు చేస్తూ 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారని చెప్పారు. పూలే సత్యశోధక్ సమాజ్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. విద్య, సామాజిక సంస్కరణ మరియు సమానత్వం ద్వారా అణగారిన వారిని ఉన్నతీకరించడమే లక్ష్యంగా కృషి చేసారని అన్నారు. వితంతువులకు పునర్వివాహాలు చేసి వృద్ధుల కోసం శరణాలయాలు నిర్మించారని చెప్పారు. కేంద్ర బిజెపి సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం పేరిట అట్టడుగు వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేస్తుందని వారు విమర్శించారు. బలహీనవర్గాలకు బిజెపి బడ్జెట్ లో రిజర్వేషన్లలో తీరని అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, ఆవాజ్ జిల్లా నాయకులు జబ్బార్, ప్రజా సంఘాల నాయకులు ఎస్ కె మీరా, జె వెంకన్న బాబు, ప్రతాపనేని వెంకటేశ్వర రావు, బోడపట్ల సుదర్శన్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి, సుభాష్ పివాల్, కర్లకుంట నరేష్, ఎస్ కె సైదులు, గుమ్మడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు సైబర్ సెగ..!!

### రికార్డ్ అసిస్టెంట్ అకౌంట్ హాక్ 95000 చోరీ

### అప్రమత్తంగా ఉండాలంటున్నా పోలీస్ సిబ్బంది

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాదేవపూర్ మండలంలోని సూరారం ప్రభుత్వ పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తిరు నారాయణపురం గోపికృష్ణ గత ఐదు రోజుల క్రితం తన మొబైల్ లోని గూగుల్ పే ద్వారా తను ఎలాంటి ఆపరేషన్ చేయకుండానే 95000 పోయినట్టు వాపోయాడు. సైబర్ నేరగాళ్లు తన ఫోను హ్యాక్ చేసి గూగుల్ పే లో ఉన్న 95 వేల రూపాయలను కొట్టేసినట్టు హైదరాబాదులోని సైబర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎలాంటి ఓటిపి కానీ ఎలాంటి లింకు కానీ ఓపెన్ చేయకుండానే నా ఫోన్ మొత్తం వాళ్ళ అధీనంలోకి వెళ్లి నా గూగుల్ పే లో ఉన్న 95 వేల రూపాయలను తీసుకున్నట్టు. బ్యాంకు నుండి స్టేట్మెంటు మరియు గూగుల్ పే స్టేట్మెంట్ తీసుకొని సైబర్ క్రైమ్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఈ క్రైమ్ ను చేదిస్తామని ప్రజలు స్మార్ట్ ఫోన్లతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## పొలంలో విషాదం.. విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 11: మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎదురుగట్ల శంకరమ్మ (35) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి భర్త మల్సూర్ తెలిపిన వివరాల ప్రకారం... తమ సొంత పొలంలో శనివారం వరికోత మిషన్‌తో వరిచేలు కోయిస్తున్నారు. ఆ సమయంలో విద్యుత్ స్తంభం నుంచి మోటారుకు వెళ్లే సర్వీస్ వైర్ అడ్డుగా ఉండటంతో శంకరమ్మ వెదురు కర్రతో దానిని పైకి లేపి పట్టుకునే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ ఆమెపై జారి పడటంతో విద్యుత్ షాక్‌కు గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స కోసం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి 11 ఏళ్ల కుమారుడు చరణ్ ఉన్నాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## సామాజిక రుగ్మతలను రూపుమాపిన పూలే

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): సామాజిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రము లో పూలే– విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఎస్సై నాగరాజు పాల్గొని పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని కుల వివక్షతను రూపుమాపడం కోసం అనగారిన ప్రజలను చైతన్య పరచడం కోసం సావిత్రిబాయి పూలే తో మహిళలకు పాఠశాల ఏర్పాటు ఎంతోమందిని విద్యావంతులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపేల్లి వీరన్న, బండపల్లి సాగర్, నకిరకంటి వెంకన్న, మాజీ సర్పంచ్ ఉప్పుల పాపయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు తోనుకునూరి సైదులు గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య, మద్దెల సురేందర్ గౌడ్,లింగాల రామచంద్రయ్య, మడ్డి లింగయ్య గౌడ్ ,వేల్పుల వెంకటమల్లు యాదవ్, యువ నాయకులు పసుల అశోక్ యాదవ్, ఇరుగు కిరణ్, బొల్క సైదులు యాదవ్, కొరివి గంగయ్య యాదవ్, బంటు బద్రి, మూడ్ మోహన్ నాయక్ ,బండపల్లి మహేష్,బొల్లేపల్లి సాయి,చిర్ర శ్రీనాథ్, నకిరేకంటి మధు, వార్డ్ మెంబర్లు శ్రీకాంత్, మధు, తోణుకునూరి మధు ,మున్న వేంకటేష్, దేశపంగు మురళి, బొల్లేద్దు నాగయ్య,దేవరకొండ సాయి, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు..





## యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మ గూడెం యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా ఏర్పుల స్వామి యాదవ్,కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్ యాదవ్, కోశాధికారిగా మద్ది మధు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ రానున్న కాలంలో యాదవ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యాదవులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సంహరించిన యాదవ సంఘం నాయకులకు సభ్యులకు యువజన నాయకు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




## డెత్ సర్టిఫికెట్ ఇవ్వను దిక్కున చోట చెప్పుకోండి

### గుడిమల్కాపురం పంచాయతీ సెక్రటరీ నిర్వాకం

### ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

### నా మీదే ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తారా అని తిరిగి బాధితుల మీదే పోలిస్టేషన్లో కేసు పెట్టిన పంచాయతీ సెక్రెటరీ

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్): మా అమ్మ చనిపోయి సంవత్సరమవుతుంది డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయమని పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని మా పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు బుక్కమ్మ సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కావాలని పంచాయతీ సెక్రెటరీ బ్రహ్మాచారికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఆఫీసు చుట్టూ తిరిగి కాళ్లు అరిగిపోతున్నాయి డెత్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదు పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించారు. నన్నే మీరు ప్రశ్నిస్తారా అని ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శి కుటుంబ సభ్యులను తీవ్ర దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ డెత్ సర్టిఫికెట్ ఇవ్వను మీ దిక్కున చోట చెప్పుకోమని పంపించి వేశాడు. దీంతో కుటుంబ సభ్యులు ఈనెల 7వ తేదీన ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి నా మీదే



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తారా అని ఆగ్రహించి ఈనెల 8వ తేదీన ఫిర్యాదు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. డెత్ సర్టిఫికెట్ ఇవ్వమన్నందుకు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోని మా అమ్మ డెత్ సర్టిఫికేట్ ఇప్పించాలని అదేవిధంగా మా మీద అక్రమంగా నమోదు చేసిన కేసును తీసివేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



### మున్సిపల్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మ జ్యోతిరావు పూలే...

### మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్,ఏప్రిల్ 11, క్రైమ్ మిర్రర్: అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహానుభావుడు, మహిళా విద్యకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... సామాజిక సమానత్వం,అన్నగారిన వర్గాల అభ్యున్నతి, విద్య కోసం ఆయన చేసిన కృషిని సంఘసంస్కరణలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడు తూ... పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని తెలిపారు. బీసీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## సామాజిక మార్పు కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప విప్లవకరుడు పూలే

క్రైమ్ మిర్రర్ వలిగొండ:సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు తన జీవితాంతం కృషిచేసిన గొప్ప సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పలువురు అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని బిసి,సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మాపూలే 199వ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే తన చిన్నతనంలో కుల వివక్షతను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా స్త్రీల విద్య కోసం వారిపై జరుగుతున్న లింగ వివక్షతపై,బాల్య వివాహాలపై పోరాడుతూ తన భార్య అయిన సావిత్రిబాయి పూలే ను మొదటి మహిళా టీచర్ గా మార్చి 1848 సంవత్సరంలో మొదటి పాఠశాలను ఏర్పాటుచేసి స్త్రీల విద్య కోసం కృషి చేసినమహనీయుడని అన్నారు,ముఖ్యంగా సత్యశోధ సమాజ్ ను ఏర్పాటుచేసి బ్రాహ్మణీయ భావాజాలానికి వ్యతిరేకంగా మత మౌఢ్యాన్ని నిర్మూలించేందుకు ఈ సంస్థ ద్వారా కృషి చేశాడని ఆయన అన్నారు.ఆయన స్ఫూర్తితో నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న హింస,దాడులు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు బత్తిని సహదేవ్,కంకల కిష్టయ్య , మస్కు నరసింహ,చిలుగురి సత్తిరెడ్డి, కొండపర్తి బాలాచారి,ఎలగందుల అంజయ్య,కాసుల వెంకన్న,కూర శ్రీనివాస్,పల్లెర్ల సుధాకర్,దుబ్బ లింగం, నానాచర్ల రమేష్,రాపోలు పవన్ కుమార్,ఎల్లంకి మహేష్, లింగరాజుపల్లి,గోల్నేపల్లి,పొద్దుటూరు సర్పంచులు,బొడిగె లింగస్వామి, మధు,దుబ్బదానయ్య,కొండూరు సత్తయ్య, మారగొని శ్రీనివాస్,రాగిరి మల్లేశం,మల్లం వెంకటేశం,ఎదురుగట్ల యాదగిరి,సలిగంజి బిక్షపతి,పోలేపాక సత్యనారాయణ,కలిమిరనరేష్,తదితరులు పాల్గొన్నారు.

## రీసైక్లింగ్ యంత్రాల పనితీరుపై ఎమ్మెల్యే ఆరా



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 11:** మిర్యాలగూడ పట్టణంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) శనివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన చెత్త రీసైక్లింగ్ యంత్రాలను పరిశీలించారు.రీసైక్లింగ్ పరికరాల పనితీరు, వాటి నిర్వహణకు అయ్యే ఖర్చులు, చెత్తను శుద్ధి చేసే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా రీసైక్లింగ్ చేసి తొలగించేందుకు త్వరలోనే చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో చెత్త నిర్వహణను శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డీఈఈ వెంకన్నతో పాటు ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సిజేరియన్ సక్సెస్ తల్లి బిడ్డల క్షేమం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యులు నిర్వహించిన అత్యవసర శస్త్ర చికిత్స (సిజేరియన్) సక్సెస్ అయింది. దానవాయిగూడెంకు చెందిన చందన ఇటీవల కాన్పు నిమిత్తం నేలకొండపల్లిలోని ఎస్సీ బీసీ కాలనీలో తమ పుట్టింటికి వచ్చింది. శనివారం నొప్పులు ఎక్కువ కావడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు పరీక్షించిన వైద్యులు చందనకు ఉమ్మనీరు తగ్గి కాన్పు సంక్లిష్టం కావడంతో డాక్టర్ మంగళ వైద్య బృందం అప్రమత్తమై సిజేరియన్ చేశారు. ఈ ఆపరేషన్ లో తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడంతో బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కూతురి కాన్పు నిమిత్తం చేసిన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినందుకు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిజేరియన్ సేవలు ఇకనుండి నిరంతరం అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్లో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జి కవిత, నర్సింగ్ ఆఫీసర్ ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై నిరంతరం పోరాడేది తెలంగాణ రైతు సంఘం

**రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం లో మాట్లాడుతున్న రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరరావు పిలుపు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ గిట్టుబాటు ధర కోసం ఎరువులు ధరలు తగ్గాలని రైతుబంధు వేయాలని మొక్కజొన్న కొనుగోలు చేయాలని మద్దతు ధర ప్రకటించాలని అనేక సమస్యలపై పోరాడి సాధించిన సంఘం తెలంగాణ రైతు సంఘం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆర్ సుందరయ్య నవీన్ యశోద దండేటి నిర్మల్ రావు ఉమేష్ తదితరులు, పాల్గొన్నారు.



## నేడే నెలనెలా ఉచిత వైద్య శిబిరం

**100 రూపాయలకే బీపీ షుగర్ గ్యాస్ట్రిక్ మందులు**

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిబిరంలో భాగంగా నేడు స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో 40వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సీ భారవి ఎంబిబిఎస్ ఎండి డిఎం (జీర్ణకోశ వ్యాధి నిపుణులు), డాక్టర్ పయ్యావుల కిషోర్ కుమార్ ఎంబిబిఎస్, ఎండి, డిఏ (ప్రముఖ వైద్య నిపుణులు), డాక్టర్ జయశ్రీ అడపా ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఆప్తమాలజీ, (కంటి వైద్య నిపుణులు), డాక్టర్ పి సుబ్బారావు ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. బీపీ, షుగర్, జీర్ణకోశ సంబంధిత వ్యాధుల సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడ వైద్య సేవలను ఉచితంగా అందిస్తారన్నారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు సంబంధించి నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తామన్నారు. షుగర్ టెస్ట్ ముందుగా చేయించుకొని వస్తే వెంటనే మందులు తీసుకోవచ్చున్నారు. వైద్యసేవలు అవసరం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు.


## పిట్లం ఎస్సై బి.ఆంజనేయులుకు ప్రెస్ క్లబ్ ఘన సన్మానం



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** పిట్లం మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి.ఆంజనేయులును పిట్లం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోక శ్రీనివాస్ నాయకత్వంలో సభ్యులు కలిసి ఎస్సైకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై బి.ఆంజనేయులు మాట్లాడుతూ....పిట్లం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని,ప్రజల సహకారంతో పోలీస్ శాఖ మరింత సమర్థంగా పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు భూమయ్య,కార్యదర్శి వడ్ల రవి,సీనియర్ పాత్రికేయులు సాక్షి బాబా,యాదగిరి,సభ్యులు సాయిబాబా,గ్యార అంజి,సాయిలు,నవీన్,మునీర్ మోయిజ్,హాన్ను సాబ్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పై 'కోతుల' పంజా

**రక్షక నిలయంలో సామాన్యుడికి రక్షణ కరవు**




మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): ప్రజల సమస్యలను తీర్చి, ఆపదలో ఉన్నవారికి అభయమివ్వాల్సిన, మర్రిగూడ పోలీస్ స్టేషన్ ప్రస్తుతం, వానర మూకల అరాచకాలకు అడ్డాగా మారింది. గత కొద్ది రోజులుగా ఈ పోలీస్ స్టేషన్ ఆవరణలో, కోతుల బెడద భరించలేని స్థాయికి చేరుకుంది. ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చే సామాన్య ప్రజలను చూస్తే చాలు, గుంపులు గుంపులుగా కోతులు వారిపై కనికరం లేకుండా విరుచుకుపడుతున్నాయి. ఈ దాడుల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే, చివరకు శాంతిభద్రతలను పర్యవేక్షించే, స్టేషన్ జందార్ పైనే కోతులు దాడికి తెగబడటం, ఇక్కడి భయానక పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రాణ రక్షణ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, అక్కడ తిష్ట వేసిన కోతులను చూసి లోపలికి వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. స్టేషన్ బయట వేచి ఉండాలన్నా, పార్కింగ్ చేసిన వాహనాలపై నుండి దూకుతూ ఇబ్బందులు పెడుతున్నాయి. రక్షక భట నిలయానికే రక్షణ లేని పరిస్థితి దాపురించిందని, అధికారులు ఈ కోతుల బెడద నుండి తమను కాపాడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రాణనష్టం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ(ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ, జయంతి వేడుకలను సిపిఐ(ఎం), ఎమ్మార్పీఎస్, బిఆర్ఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోళ్ల సురేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని పూణే పట్టణంలోని"శుద్ర వర్ణం"లోని "మాలి"అనే వెనుకబడిన(పూలు పండించి అమ్ముకునే వృత్తిని చేసుకునే) కులములో జన్మించారన్నారు 200 ఏళ్ల "శుద్ర వర్ణం" లోని కులాలను కూడా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాల వారి ఇండ్లలో జరిగే శుభ, ఆశుభ, కార్యక్రమాలలో పాల్గొనటం నిషేధము ఉండేదన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన స్నేహితుడు తోటి విద్యార్థి వివాహ ఊరేగింపులో పాల్గొన్నందుకుగాను ఊరేగింపులోనే పూలేని గుర్తించి దండించారన్నారు. నీవు శుద్ధుడివైనవు కాబట్టి బ్రతికినావు నీవే గనక అతి శూద్రడవు అయితే ఏనుగులతో తొక్కించేవారిమని హెచ్చరించినారు, శూద్రుడైనవి కాబట్టి బ్రతికి పోయావు అశుద్రుడివైతే ఏనుగులతో తొక్కించేవరమని హెచ్చరించారన్నారు ఈ ఘటనతో తీవ్ర కలత చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే బ్రాహ్మణీయ వ్యవస్థపై తిరుగుబాటు మొదలుపెట్టారన్నారు. తన యొక్క వివాహ అనంతరము తన భార్య సావిత్రిబాయి పూలేకి విద్య నేర్పి భారత దేశములోనే మొట్టమొదటిసారి ప్రత్యేకంగా మహిళలకు పాఠశాలను నిర్మించిన మహానుభావులు అన్నారు. దీంతో ఆగ్రహించిన బ్రాహ్మణులు పూలే దంపతులను ఇంటి నుండి వెలివేసేలా చేశారన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా తన లక్ష్యమైన వర్ణ వ్యవస్థ నిర్మూలన కొరకు మహాత్మ జ్యోతిరావు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల ఈదయ్య, విహెచ్పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు దివ్వెల నరేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రీ పోతుల అంజని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సుభాని, షేక్ జానీ, పగిడికత్తుల సైదులు, బాజా రామకృష్ణ, పుట్ట శ్రీను, పగిడికత్తుల జస్వంత్, గుండెపొంగు క్రాంతి, బూరుగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అధికలోడు నింపడంతో దారి మధ్యలోనే లారీలు డ్యామేజ్

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 11 క్రైమ్ మిర్రర్:** మందమర్రి సింగరేణి ఏరియాలో ఓసీల నుండి ఉత్పత్తి అయిన బొగ్గు లారీ టిప్పర్లు లోడ్ చేసే సమయంలో అధికారుల ఒత్తిడితో లారీకి 10 టన్నులకు పైగా అధిక లోడు నింపడంతో దారి మధ్యలోనే లారీలు టిప్పర్లు కట్టాలు విరిగి ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయి అంతేకాకుండా ఓవర్ లోడు కావడంతో రోడ్డు కూడా బరువును తట్టుకోలేక డామేజ్ అవుతున్నాయి. ఈ సంఘటన ఈరోజు మందమరి పట్టణంలో లారీ టిప్పర్లు ఆగడంతో సిటీ న్యూస్ వారితో మాట్లాడింది కేకే 1 ఓసి నుండి ఆర్ కె పి సి ఎస్ పి వరకు బొగ్గును తీసుకెళుతున్న లారీల్లో ఒక్క లారీలో 42 టన్నులు వేయాల్సి ఉండగా 52 టన్నులకు పైగా బొగ్గు నింపుతున్నారని డ్రైవర్లు వాపోతున్నారు మధ్యలోనే లారీలు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అన్నారు. గతంలో మాదిరిగానే ప్రతి 14 టైర్ల లారీకి 42 టన్నులు మాత్రమే బొగ్గు నింపాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు.

# సూళ్లూరుపేట జ్యువెలరీ చోరీ కేసు ఛేదన

**తమిళనాడుకు చెందిన పాత నేరస్తుడి అరెస్ట్**


తిరుపతి: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో సంచలనం రేపిన జ్యువలరీ రాబరీ కేసును పోలీసులు ఛేదించారు. తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర నేరస్థుడు వేల్మురుగన్ బాబు అలియాస్ పల్సర్ బాబు అరెస్టు కావడం కేసుకు కీలక మలుపు తిరిగింది. మార్చి 14న మధ్యాహ్నం సుమారు 2-30 గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర జ్యువెలరీ షాపులో కస్టమర్ వేషంలో ప్రవేశించిన నిందితుడు సినీ పక్కిలో విధంగా యజమాని వెంకటేశ్వర్లు కళ్ళల్లో కారంపొడి చల్లి 12 బంగారు గొలుసు నందు దోచుకుని పరారయ్యాడు. సుమారు 14 లక్షల విలువైన ఈ ఆభరణాలు క్షణాల్లో మాయం అవడంతో పట్టణంలో కలకలం చెల్లరేగింది. దశాబ్ద కాలంగా నేర జీవితం గడుపుతున్న నిందితుడు తమిళనాడులోనే 24 కేసుల్లో నిందితుడిగా ఉండి అందులో 16 రాబరీలు, 7 దొంగతనాలు, ఒక హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పలు నాన్ బెయిల్ వారెంట్ లు పెండింగ్ లో ఉండగా, తిరుపతి జిల్లాలోని పుత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో కూడా శిక్ష అనుభవించాడు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, పర్యవేక్షణలో సూళ్లూరుపేట సి.ఐ. మురళీకృష్ణ నేతృత్వంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి, సూళ్లూరుపేట ఎస్సై జి. అజయ్ కుమార్, తడ ఎస్సై కే. కొండప్ప నాయుడు, ఏ.ఎస్.ఐ. పులిచెర్ల శ్రీ కుమార్ రెడ్డి చాకచక్యంగా ఏప్రిల్ 11 ఉదయం సత్యవేడు పట్టణంలో బిఎస్ఎన్ఎల్ సమీపంలోని మెకానికల్ షాపు వద్ద నిందితుని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి దొంగలించిన 12 బంగారు గొలుసులు నేరానికి ఉపయోగించిన స్కూటీ స్వాధీనం చేసుకోవడంతో కేసుకు పూర్తి పరిష్కారం లభించింది. నేరం ఎంత చాకచక్యంగా ఏన్నుకొన్న చట్టం కన్నుల నుండి తప్పించుకుపోవడం అసాధ్యం అనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## పెళ్లింట తీవ్ర విషాదం

**రోడ్డు ప్రమాదంలో పెళ్లి కొడుకు తండ్రి మృతి**

కామారెడ్డి:పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కుమారుడి తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. రెండ్రోజుల్లో కొడుకు పెళ్లి ఉందనగా.. సరుకుల కోసం వెళ్లిన తండ్రి దుర్గయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అయ్యపల్లి గ్రామం వద్ద అతడి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చౌటుప్పల్,ఏప్రిల్ 11,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ గుడి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం సుమారు 12: 30 గంటల సమయంలో ఆందోల్ మైసమ్మ గుడి పక్కన కిరాణా షాపు పక్కనే ఉన్న హాల్ నందు పడుకుని ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉలుకు పలుకు లేకుండా ఉండగా అక్కడివారు గమనించి అతనిని చూడగా అతను అప్పటికే చనిపోయినాడని గమనించారు. ఈ మేరకు శ్రీ ఆందోల్ మైసమ్మ గుడి అసిస్టెంట్ అలుగుబెల్లి సత్తిరెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రి మార్చరి గదికి తరలించినారు. మృతుడు కొన్ని సంవత్సరాలుగా మల్కాపురంలోనే కాగితాలు, ప్లాస్టిక్ బాటిల్స్ ఏరుకుంటూ భిక్షాటన చేస్తూ ఉంటాడని తెలిపారు. మృతుడు ఎండలకు తట్టుకోలేక ఆహారం సరిగ్గా లేక ఆరోగ్యం క్షీణించి చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. ఇట్టి గుర్తుతెలియని అతను చనిపోయినప్పుడు పింకు కలర్ చొక్కా, బ్లూ కలర్ గ్రీన్ లైన్స్ లుంగీ ధరించి ఉన్నాడు అతని ఎత్తు అందాజా 5.5 రంగు చామన చాయ, నలుపు తెలుపు రంగు జుట్టు కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు . పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,ఇతని వివరాలు తెలిసినవారు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ 8712553699 నెంబర్ కు ఫోన్ చేసి తెలపగలరని ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 11 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిఎం మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.సామాజిక సమానత్వం కోసం పూలే పడ్డ తపనను వివరించారు. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఏఐటీయూసీ ప్రతినిధులు మాట్లాడుతూ, పూలే దంపతులు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు బీ.సీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు.

## మహనీయుల ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి: మెట్టు శ్రీధర్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ పాల్గొన్నారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మెట్టు శ్రీధర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం మరియు విద్య ద్వారానే అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నేటి యువత మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యేపురి శివానందం, మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, రుద్రారం శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బలవంత, శ్రీరాములు, అడ్వకేట్ విజయ్, సత్యనారాయణ, రవీంద్ర చారి, కిష్టయ్య, కార్ రాజు, కళ్యాణ్, అఫ్జల్ మరియు మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి

**ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభమా అనిల్ కుమార్ రెడ్డి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 11,క్రైమ్ మిర్రర్:** మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా జగదేవ్ పూర్ చౌరస్తా, భువనగిరిలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాణి,వైస్ చైర్మన్ మంజుల, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేణుక బాబు రావు,గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,ప్రజా ప్రతినిధులు, బిసి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే ప్రపంచ మేధావి, విద్యా సంస్థలు నెలకొల్పి విద్యా ద్వారా అన్ని సాధించవచ్చనే ఉద్దేశంతో తనతో పాటు తన సతీమణికి కూడా విద్యాభ్యాసం చేసి భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా పనిచేసారన్నారు . బాల బాలికలకు విద్యాభ్యాసం నేర్పించిన ఘనత ఆమెదే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. అనంతరం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, మహిళలలకు మహాలక్ష్మి పథకం తీసుకొని రావడం జరిగిందని అన్నారు.బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో మహాత్మ జ్యోతిరావు పూలే ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి.సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు .స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లడుతూ... సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని తెలిపారు. ఆయన ఆశయంతో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం మహనీయులను స్మరిస్తూ పాడిన పాటలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, బి. సి కుల సంఘాల సభ్యులు,వివిధ కుల సంఘాల సభ్యులు, ప్రజా ప్రతి నిధులు,తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 12-4-2026

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

### కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

న్యూఢిల్లీ: యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## టాయ్‌లెట్‌లో పసిపాపను వదిలేసిన మహిళ

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విజయవాడ,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ):విజయవాడలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. తనతో పాటు ఓ పసిబిడ్డను ఓ మహిళ తీసుకుని వచ్చి పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో అత్యంత దారుణమైన ఘటన వెలుగు చూసింది. ముక్కుపచ్చలారని ఓ పసిబిడ్డను ఆ మహిళ పబ్లిక్ టాయిలెట్‌లో వదిలివేసి వెళ్లింది. బాత్‌రూమ్ లోపల పసిపాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా బకెట్‌ను అడ్డుగా పెట్టి ఆమె అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేయడానికి వెళ్లిన శానిటరీ సిబ్బంది, పాప ఏడుపు విని గమనించగా ఈ విషయం బయటపడింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాపను మెరుగైన వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు సమాచారం. కృష్ణలంక పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, సదరు మహిళను తీసుకువచ్చిన ఆటోను పోలీసులు గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆమె ఆటో ఎక్కడ ఎక్కింది, ఎక్కడ దిగిందనే వివరాలు తెలిశాయి. పాపను వదిలేసిన అనంతరం ఆ మహిళ నేరుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లి, అక్కడ ఓ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

### నార్సింగ్ పోలీస్ స్టేసన్‌లో లాయర్‌పై ఫిర్యాదు

హైదరాబాద్:ప్రముఖ సింగర్ మంగ్లీ తనను సుభా సియపోగు అనే న్యాయవాది వేధిస్తున్నానంటూ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాను రూ.150 కోట్ల మోసానికి పాల్పడ్డానంటూ సుభా సింగబోష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో ఒక వ్యక్తి తనను పరిచయం చేసుకున్నాడని, అప్పటి నుంచి అమర్యాదగా, బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు.

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఎల బలోపేతం

### ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ):తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి దేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక – శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు.గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే బాటలో నేటితరం నడవాలి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలలో భాగంగా శని వారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మహాత్మ జ్యోతిరావు పూలే గొప్పతనం, వారు చేసిన త్యాగం గురించి చక్కటి పాటల రూపంలో పాడి వారి బాటలో నేటితరం నడవాలి అన్నారు. మహాత్మా జ్యోతిబాలే ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ 1829లో ఏప్రిల్ 11 న మహారాష్ట్రలో మాలి కులంలో జన్మించిన జ్యోతిరావు పూలే చాలా స్వతంత్రమైన దృష్టి, సమగ్రమైన ఆధునికమైన అవగాహన కలిగి వున్న సంఘసంస్కర్త అని, ఆయన రచనలు ఒకసారి పాక్షికమైనవిగా భావోద్వేగమై భరతమైనదిగా కఠినమైనవిగా అసమగ్రమైనవిగా కనిపించే మాటలు నిజమే అయితే పూలే ఆచరణ కలిగిన మనిషి అని, ఆయనలోని సమగ్రమైన వ్యక్తిగతం ఆచరణలో చూపించాడని అన్నారు. అనగారిన మాలి కులంలో పుట్టడం వలన కుల వ్యవస్థ పూలే అనుభవ రూపంగా చూశాడు. 21 ఏళ్ల వయసులో ఎదురైన ఒక అనుభవం పూలే జీవితాన్ని మార్చేసింది పూలే ఒక బ్రాహ్మణ మిత్రుడు పెళ్లికి ఊరేగింపులో పాల్గొన్నారు. కులం కారణంగా బ్రాహ్మణులు పూలే ని ఘోరంగా అవమానించి ఊరేగింపు నుంచి నెట్టి వేశారు. అవమానంతో కృషించి నరనరాన కాల్చేసింది బాధ ని సహాయత కళ్ళ నుంచి అశ్రువులుగా రాలై బ్రాహ్మణులు బ్రాహ్మణుల అహంకారపు మాటలు పూలే గుండెని పోట్లు పొడి చేశాయి. ఆరోజే నిశ్చయించుకుని వచ్చారు. ఈ అసమానతల కుల వ్యవస్థ అంతం చేయడానికి క్షుద్ర అతి సూద్ర ప్రజల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేయాలని బ్రాహ్మణ అధిపతి వ్యవస్థ కూల్చి వేయాలని ఆనాటి నుంచి తన జీవిత ధ్యేయంగా మలుచుకున్నాడు అని అన్నారు. భారతదేశపు సామాజిక పోరాట అవకాశాల్లో ఒక సరికొత్త సూర్యుడు ఉదయించాడని, చాలామంది అనుకుంటారు. పూలే కేవలం అనగారిన వారి అభ్యున్నత కోసం కృషి చేసి చేసిన సంస్కర్త మాత్రమే కాదు అనగారిన వర్గాలకు వారి విముక్తి కోసం ఎంతగానో తపించారు. అంతే స్థాయిలో అంతకంటే ఎక్కువ స్థాయిలో స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. భారతదేశాన్ని సర్వోత్తముకంగా అభివృద్ధి చేయడానికి మన ప్రజల సంఖ్యలను ఛేదించడానికి అవిశ్వాసంగా పోరాడిన మహోన్నత విప్లవ శక్తి పూలే అని వారు అన్నారు. పూలే అంతకుల్ని ఉద్యమకారులుగా మలిచిన మహాత్ముడని వారు అన్నారు. పూలే కార్యక్రమాన్ని నిర్దేశించే అగ్రకుల వారు ఆయన్ని హత్య చేయాలని పథకం ప్రకారం రామోజీ అలియాస్ రాడ్ ద్యూటీ రాం నాందేవ్ అనే గుండాల్ని పంపారు నిద్రిస్తున్న పూలే హత్య చేయడాన్ని కత్తులు కటాలతో వచ్చిన సందర్భంగా ఎవరక్కడ అని గంభీరమైన గొంతుతో అడగగా భయపడిన హంతకులు బిత్తరపోయి తము డబ్బులు ఆశపడి నిన్ను చంపడానికి వచ్చామని వారు అనగా ఏ పేద వర్గాల ప్రజల కోసం నేను అహోరాత్రులు శ్రమిస్తున్నాను. వారే నన్ను చంపడానికి రావడం కంటే కావాల్సింది ఏముంది నా చావు మీకు ఉపయోగపడితే నేను సిద్ధమే రండి నన్ను చంపండి అని పూలే ఆనాడు. సిద్ధార్థ గౌతముని ముందు నిలబడిన గురుడైన ఆంగోలి మాలుడి మనస్థితిని అనుభవం అయింది. ఆ ఇద్దరు గుండాలకి గజగజ వణుకుతూ కన్నీరు మున్నేరుగా కాళ్ళ మీద పడి ప్రాధేయపడ్డారు. చివరకు వారే ఆయన అనుచరులుగా ఉద్యమకారులుగా అంగ రక్షకులుగా పనిచేసి నాందేవ్ రచనలుగా పుస్తకాలు రాసి పోలే సిద్ధాంతాలు ప్రజలకు ప్రచారం చేశారు. గర్భవతులైన వితంతులైన వారు భయపడకండి మనం పోరాడుదాం నేను మీకు ఉన్నాను వితంతులైన వారి దీనస్థితిని గమనించి వారికి ఆశ్రయాలు ఏర్పాటు చేసి చదువు నేర్పించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించిన మహానుభావుడని, పులి అని వారన్నారు మొట్టమొదటిగా తన భార్యని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది సమాజానికి విద్యా సంస్థలను పెట్టి సత్యశోధన పాఠశాలలు ఏర్పాటుచేసిన మహోన్నత వ్యక్తి పూలే అని, మహాత్మా అని పిలవడం గర్వకారణంగా ఉంది అని ఆ వారన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు బుషిపాక నరసింహ, సి ఐ టి యు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ఉద్యోగస్తులు కోరె అశోక్, గణపతి, యువ అడ్వకేట్ కొరే కిషన్, ఎదుళ్ళ యాదగిరి, కోరే మహేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కోరే లలిత ముత్తి రాములు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.లే ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ 1829లో ఏప్రిల్ 11 న మహారాష్ట్రలో మాలి కులంలో జన్మించిన జ్యోతిరావు పూలే చాలా స్వతంత్రమైన దృష్టి, సమగ్రమైన ఆధునికమైన అవగాహన కలిగి వున్న సంఘసంస్కర్త అని, ఆయన రచనలు ఒకసారి పాక్షికమైనవిగా భావోద్వేగమై భరతమైనదిగా కఠినమైనవిగా అసమగ్రమైనవిగా కనిపించే మాటలు నిజమే అయితే పూలే ఆచరణ కలిగిన మనిషి అని, ఆయనలోని సమగ్రమైన వ్యక్తిగతం ఆచరణలో చూపించాడని అన్నారు. అనగారిన మాలి కులంలో పుట్టడం వలన కుల వ్యవస్థ పూలే అనుభవ రూపంగా చూశాడు. 21 ఏళ్ల వయసులో ఎదురైన ఒక అనుభవం పూలే జీవితాన్ని మార్చేసింది పూలే ఒక బ్రాహ్మణ మిత్రుడు పెళ్లికి ఊరేగింపులో పాల్గొన్నారు. కులం కారణంగా బ్రాహ్మణులు పూలే ని ఘోరంగా అవమానించి ఊరేగింపు నుంచి నెట్టి వేశారు. అవమానంతో కృషించి నరనరాన కాల్చేసింది బాధ ని సహాయత కళ్ళ నుంచి అశ్రువులుగా రాలై బ్రాహ్మణులు బ్రాహ్మణుల అహంకారపు మాటలు పూలే గుండెని పోట్లు పొడి చేశాయి. ఆరోజే నిశ్చయించుకుని వచ్చారు. ఈ అసమానతల కుల వ్యవస్థ అంతం చేయడానికి క్షుద్ర అతి సూద్ర ప్రజల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేయాలని బ్రాహ్మణ అధిపతి వ్యవస్థ కూల్చి వేయాలని ఆనాటి నుంచి తన జీవిత ధ్యేయంగా మలుచుకున్నాడు అని అన్నారు. భారతదేశపు సామాజిక పోరాట అవకాశాల్లో ఒక సరికొత్త సూర్యుడు ఉదయించాడని, చాలామంది అనుకుంటారు. పూలే కేవలం అనగారిన వారి అభ్యున్నత కోసం కృషి చేసి చేసిన సంస్కర్త మాత్రమే కాదు అనగారిన వర్గాలకు వారి విముక్తి కోసం ఎంతగానో తపించారు. అంతే స్థాయిలో అంతకంటే ఎక్కువ స్థాయిలో స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. భారతదేశాన్ని సర్వోత్తముకంగా అభివృద్ధి చేయడానికి మన ప్రజల సంఖ్యలను ఛేదించడానికి అవిశ్వాసంగా పోరాడిన మహోన్నత విప్లవ శక్తి పూలే అని వారు అన్నారు. పూలే అంతకుల్ని ఉద్యమకారులుగా మలిచిన మహాత్ముడని వారు అన్నారు. పూలే కార్యక్రమాన్ని నిర్దేశించే అగ్రకుల వారు ఆయన్ని హత్య చేయాలని పథకం ప్రకారం రామోజీ అలియాస్ రాడ్ ద్యూటీ రాం నాందేవ్ అనే గుండాల్ని పంపారు నిద్రిస్తున్న పూలే హత్య చేయడాన్ని కత్తులు కటాలతో వచ్చిన సందర్భంగా ఎవరక్కడ అని గంభీరమైన గొంతుతో అడగగా భయపడిన హంతకులు బిత్తరపోయి తము డబ్బులు ఆశపడి నిన్ను చంపడానికి వచ్చామని వారు అనగా ఏ పేద వర్గాల ప్రజల కోసం నేను అహోరాత్రులు శ్రమిస్తున్నాను. వారే నన్ను చంపడానికి రావడం కంటే కావాల్సింది ఏముంది నా చావు మీకు ఉపయోగపడితే నేను సిద్ధమే రండి నన్ను చంపండి అని పూలే ఆనాడు. సిద్ధార్థ గౌతముని ముందు నిలబడిన గురుడైన ఆంగోలి మాలుడి మనస్థితిని అనుభవం అయింది. ఆ ఇద్దరు గుండాలకి గజగజ వణుకుతూ కన్నీరు మున్నేరుగా కాళ్ళ మీద పడి ప్రాధేయపడ్డారు. చివరకు వారే ఆయన అనుచరులుగా ఉద్యమకారులుగా అంగ రక్షకులుగా పనిచేసి నాందేవ్ రచనలుగా పుస్తకాలు రాసి పోలే సిద్ధాంతాలు ప్రజలకు ప్రచారం చేశారు. గర్భవతులైన వితంతులైన వారు భయపడకండి మనం పోరాడుదాం నేను మీకు ఉన్నాను వితంతులైన వారి దీనస్థితిని గమనించి వారికి ఆశ్రయాలు ఏర్పాటు చేసి చదువు నేర్పించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించిన మహానుభావుడని, పులి అని వారన్నారు మొట్టమొదటిగా తన భార్యని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది సమాజానికి విద్యా సంస్థలను పెట్టి సత్యశోధన పాఠశాలలు ఏర్పాటుచేసిన మహోన్నత వ్యక్తి పూలే అని, మహాత్మా అని పిలవడం గర్వకారణంగా ఉంది అని ఆ వారన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు బుషిపాక నరసింహ, సి ఐ టి యు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ఉద్యోగస్తులు కోరె అశోక్, గణపతి, యువ అడ్వకేట్ కొరే కిషన్, ఎదుళ్ళ యాదగిరి, కోరే మహేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కోరే లలిత ముత్తి రాములు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

**లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక**

**అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ంఖఇ్గ ÷ల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## జ్యోతిరావు పూలే జయంతి

### ఘనంగా నివాళి అర్పించిన చంద్రబాబు, మంత్రులు

అమరావతి:మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఘన నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మంత్రి లోకేశ్ కొనియాడారు. ఆ మహాత్ముని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి పోస్టు చేశారు.'మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశాబ్ది జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రి సవిత అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.